## ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు

## శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి

## డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం

**డిప్లొమా కోర్సులలో ప్రవేశము కొరకు తుది విడత మాన్యువల్ కౌన్సిలింగ్ కొరకు తేదీల ప్రకటన**

**తేది: 31.03.2021**

**ప్రవేశ ప్రకటన నెం. 6248/పాలిటెక్నిక్స్/2020**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి, డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం లచే నిర్వహింపబడుతున్న మరియు ఆయా విశ్వవిద్యాలయాలచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ లలో రెండు / మూడు సంవత్సరముల వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానము, వ్యవసాయ ఇంజనీరింగ్, ఉద్యాన, పశుపోషణ, మత్స్యశాస్త్ర, డెయిరీ ప్రాసెసింగ్ డిప్లొమా కోర్సులకు 2020-21 విద్యా సంవత్సరమునకు తుది విడత మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించుటకు నిర్ణయించటమైనది. RGUKTCET-2020 లో సాధించిన మార్కుల ఆధారంగా అర్హులైన అభ్యర్థులను కౌన్సిలింగ్ కు దిగువ పేర్కొన్న విధంగా ప్రాంతాల వారీగా పిలవడం జరుగుచున్నది.

| ఇదివరకే పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశము పొందినవారు కోర్సు / పాలిటెక్నిక్ లలో సీట్ల లభ్యత ప్రకారము మార్పు చేసుకొనుటకు తగిన ఆధారముతో కౌన్సిలింగ్ లో పాల్గొనవచ్చును. |
|---|

**కౌన్సిలింగ్ జరుగు స్థలము: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం, ఆడిటోరియం, లాంఫాం, గుంటూరు.**

| తేదీ మరియు వారము | సమయం | విశ్వవిద్యాలయ పరిధి | RGUKTCET మార్కులు | అభ్యర్థుల సంఖ్య |
|---|---|---|---|---|
| 05.04.2021 మంగళవారము | 09.30 AM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 81 నుండి 52 వరకు | 1561 |
| | 2.30 PM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 51 నుండి 40 వరకు | 2013 |
| 06.04.2020 బుధవారము | 09.30 AM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 39 నుండి 37 వరకు | 865 |
| | 2.30 PM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 36 నుండి 32 వరకు | 1870 |
| 07.04.2021 గురువారము | 09.30 AM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 31 నుండి 28 వరకు | 1519 |
| | 2.30 PM | అందరూ* (ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా మరియు అన్ రిజర్వడ్/నాన్ లోకల్) | 27 నుండి 9 వరకు | 1331 |

***అందరూ అనగా OC, BC-A, B, C, D, E, SC మరియు ST అభ్యర్థులు**

*Contd..*

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోని జిల్లాలు

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు మరియు ప్రకాశం.

శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయ పరిధిలోని జిల్లాలు

నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు మరియు అనంతపురము

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని జిల్లాలు

తెలంగాణ లోని అన్ని జిల్లాలు

**ముఖ్య గమనిక:** **రాష్ట్రపతి ఆర్డర్ (ప్రెసిడెన్షియల్ ఆర్డర్)ను అనుసరించి ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధి (non local) నుండి దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు కేవలం అన్ రిజర్వ్డ్ కేటగిరిలో ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయ ప్రాంత అభ్యర్థుల తో పాటు మెరిట్ ప్రాతిపదిక మీద 15% సీట్లకు మాత్రమే అర్హులు. మిగిలిన 85% సీట్లకు ఆంధ్ర మరియు శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయం పరిధికి చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులు. పంచాయితీ పరిధి (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారికి మరియు మునిసిపల్ పరిధి పాఠశాలలో చదివిన వారికి మధ్య 75:25 ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరుగును.**

**కావలసిన సంఖ్య కంటే అధికముగా అభ్యర్థులను పిలవడం వలన పిలిచిన వారందరికీ పాలిటెక్నిక్ లో సీటు వస్తుందని హామీ ఇవ్వలేము.**

కౌన్సిలింగ్ కు హాజరు కాబోవు అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్లతో అనగా (ఎ) ఎస్.ఎస్.సి. మార్కుల మెమో (బి) ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్లు (సి) ఎస్.ఎస్.సి. టి.సి. (డి) కుల ధృవీకరణ పత్రం (ఇ) ఆదాయ ధృవీకరణ పత్రం (ఎఫ్) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 2 (జి) 2 సెట్ల జిరాక్స్ కాపీలు తో సహా నిర్ణీత ఫీజు, ఆన్ లైన్ అప్లికేషన్ చేసినటువంటి ప్రింట్ కాపీ మరియు అప్ లోడ్ చేసినటువంటి సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్ కు హాజరు కావాలి.

**ఎవరైనా అభ్యర్థులు ఇంటర్మీడియెట్ లో కానీ మరి ఏ ఇతర కళాశాలల లో ప్రవేశం పొందిన యెడల ఆయా కళాశాల ప్రిన్సిపాల్ నుండి సంబంధిత సర్టిఫికెట్స్ వారివద్ద ఉన్నట్లు ధృవీకరణ పత్రం తీసుకురావలెను.**

కౌన్సిలింగ్ జరుగు స్థలము: ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు.

**అభ్యర్థులు RGUKTCET-2020 లో సాధించిన మార్కులు మరియు రాష్ట్రపతి ఆర్డర్ (ప్రెసిడెన్షియల్ ఆర్డర్)ను అనుసరించి రిజర్వేషన్ రూల్స్ ప్రకారంగా సీట్లు కేటాయించబడతాయి.**

***Contd..***

అడ్మిషన్ పొందిన అభ్యర్థులు కౌన్సిలింగ్ కేంద్రంలో మీకు కేటాయించిన పాలిటెక్నిక్ కౌంటర్ నందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తూ నిర్ణీత ఫీజును వెంటనే చెల్లించవలెను.

## చెల్లించవలసిన ఫీజు వివరాలు

| ANGRAU (At the time of admission) | | Dr. YSR HU (At the time of admission) | | SVVU (At the time of admission) | |
|---|---|---|---|---|---|
| యూనివర్సిటీ (in Rs. ) | ప్రైవేట్ (in Rs. ) | యూనివర్సిటీ (in Rs. ) | ప్రైవేట్ (in Rs. ) | యూనివర్సిటీ (in Rs. ) | ప్రైవేట్ (in Rs. ) |
| 7,410 మరియు 11,500* *(Refundable Deposit) | 22,070 | 16,233 | 27,128 | 14,160 | 21,500 |

ముఖ్య గమనిక: కావలసిన సంఖ్య కంటే అధికముగా అభ్యర్థులను పిలవడం వల్ల మరియు ఇదే చివరి విడత కౌన్సిలింగ్ కావడం చేతను మరియు ఇతర కారణాల వలన కౌన్సిలింగ్ ప్రక్రియ ఆలస్యము కావటానికి అవకాశము ఉన్నది. కావున అభ్యర్థులు తగిన ఏర్పాట్లతో హాజరు కావాలని సూచించటమైనది.

*అభ్యర్థులు మరియు వారి సహాయకులు Covid-19 నివారణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారిచే సూచించ బడినటువంటి నియమ నిబంధనలను పాటించవలెను.*

టి. గిరిధర క్రిష్ణ
రిజిస్ట్రార్

-0o0-